# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

తేది : 31.07.2015
విజయవాడ

ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వబోమని కేంద్ర మంత్రి ఈ రోజు లోక్‌సభలో ప్రకటించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆ నాటి ప్రధాని చేసిన ప్రకటన, నాటి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇచ్చిన హామీల మేరకు వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్రకమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఒక్క ప్రత్యేక హోదానే కాదు, నాడు ప్రకటించిన బడ్జెట్‌లోటు పూడ్చడానికి 15వేలకోట్లు గానీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్యాకేజిలు గానీ ఇవ్వలేదు. రైల్వేజోన్ ఇవ్వలేదు. విద్యా, వైద్య సంస్థల నిర్మాణాలకు ఇచ్చిన హామీలన్నీ అమలు జరగలేదు. అందువల్ల ఇదేదో సాంకేతికంగా సాధ్యంగాక ఆపుతున్నది గాదు. కేంద్ర ప్రభుత్వం మొండిచెయ్యి చూపదల్చుకొన్న విషయం వెల్లడవుతోంది.

వామపక్షాలు, ప్రతిపక్షాలు పునర్ వ్యవస్థీకరణ చట్టంలోనూ, దానిపై చర్చ సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని రాబట్టడానికి ఉద్యమాలకు సిద్ధంగావాల్సి వుంటుందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి